Hindi Milap



मेट्रो मार्ग में बाधित संतोष लॉज, मुशीराबाद के मुरली स्टूडियो, बीएचईएल तथा बेगमपेट की जब्बार बिल्डिंग को ढहाये जाने का दृश्य।

# परिसंपत्तियों के अधिग्रहण का कार्य एक सप्ताह में

**हैदराबाद, 28 अप्रैल-(एफ.एम. सलीम)** मुख्य सचिव डॉ. राजीव शर्मा ने आज मेट्रो रेल के लिए गठित विशेष टास्क फोर्स (एसटीएफ) के साथ विभिन्न कार्यों की समीक्षा की। बैठक में एचएमआर के प्रबंध- निदेशक एन.वी.एस. रेड्डी भी उपस्थित थे। मुख्य सचिव ने 204 बाधित परिसंपत्तियों के अधिग्रहण से संबंधित रिपोर्ट का विवरण देखा। इनमें से 157 परिसंपत्तियाँ निजी एवं 47 परिसंपत्तियाँ सरकारी हैं। एनवीएस रेड्डी ने बताया कि काफी समय से लंबित 39 परिसंपत्तियों के अधिग्रहण की प्रक्रिया में तेज़ी आयी है, जिसकी मुख्य सचिव ने सराहना की।

जीएचएमसी आयुक्त सोमेश कुमार ने बताया कि 13 जीवीएम परिसंपत्तियों के अधिग्रहण का कार्य आगामी एक सप्ताह में पूरा कर लिया जाएगा। यह परिसंपत्तियाँ यूसुफगुड़ा, जुबली हिल्स एवं मुशीराबाद में हैं।

रंगारेड्डी जिलाधीश ने बताया कि 137 परिसंपत्तियों में से 100 परिसंपत्तियों का अधिग्रहण लगभग पूरा कर लिया गया है। शेष परिसंपत्तियों के मालिकों को चेक प्रदान किये जाने की प्रक्रिया जारी है।

मुख्य सचिव ने अधिकारियों से कहा कि विभिन्न कार्यों की मौजूदा रफ्तार को जारी रखा जाए एवं बाधित भवनों को हटाने की कार्रवाई के समय सुरक्षा का ध्यान विशेष रूप से रखा जाए। दूसरी ओर उन्होंने एलएण्डटी मेट्रो रेल हैदराबाद प्रबंधन से कहा कि आधार स्तंभों का निर्माण पूरा होते ही बैरिकेट हटा लिए जाएँ, ताकि वहाँ यातायात समस्या उत्पन्न न हो।

राजस्व विभाग के प्रधान सचिव बी.एल. मीणा, गृह सचिव बी. वेंकटेशम, वित्त सचिव एन. शिवशंकर, पुलिस आयुक्त महेंद्र रेड्डी, जल बोर्ड के प्रबंध निदेशक एम. जगदीश्वर, हैदराबाद जिलाधीश, निर्मला, रंगारेड्डी जिलाधीश रघुनाथन राव, अग्निशमन विभाग के महानिदेशक राजीव रतन एवं अन्य अधिकारी समीक्षा बैठक में उपस्थित थे।

## मेट्रो मार्ग में बाधित भवनों को गिराने की कार्रवाई तेज

**हैदराबाद, 28 अप्रैल-(एफ.एम. सलीम)**

मेट्रो रेल के लिए बड़े पैमाने पर बाधित भवनों को हटाए जाने की कार्रवाई तेज कर दी गयी। हैदराबाद मेट्रो रेल के प्रबंध-निदेशक एन.वी.एस. रेड्डी ने मुख्य सचिव डॉ. राजीव शर्मा को बताया कि मेट्रो रेल के विभिन्न मार्गों पर बाधित भवनों को हटाया जा रहा है। सिकंदराबाद रेलवे स्टेशन के निकट 2 एकड़ भूमि पर 8 रेलवे परिसंपत्तियों सहित कई भवनों को गिराया गया। इसके लिए दमरे को 46 करोड़ रुपये अदा किये गये। यूसुफगुड़ा में 1550 वर्ग यार्ड पर 6 परिसंपत्तियों हटायी गयीं, इनके लिए 23.67 करोड़ रुपये, जुबली हिल्स चेक पोस्ट के निकट नंदिनी कैफे की संपत्ति की लिए 5.30 करोड़ रुपये, यूसुफगुड़ा स्टेडियम के निकट 5 परिसंपत्तियों के लिए 2 करोड़ रुपये एवं सिकंदराबाद स्टेशन के निकट क्लॉक टॉवर से स्टेशन तक की कुछ परिसंपत्तियों के लिए 5 करोड़ रुपये बतौर मुआवजा अदा किये गये।

Namasthe Telangana    Dt 29/04/15



# ఇదే స్పీడ్ కొనసాగించండి

**ఆస్తుల సేకరణలో అధికారులకు అభినందనలు**
**పిల్లర్ల నిర్మాణానికి ట్రాఫిక్ అనుమతులివ్వండి**
**సీఎస్ రాజీవ్‌శర్మ**
**చకచకా సాగుతున్న మెట్రో పనులు**

నమస్తే తెలంగాణ, సిటీబ్యూరో: మెట్రోరైల్ ప్రాజెక్ట్ ఆస్తుల సేకరణలో ఇదే ఊపు కొనసాగించాలని సీఎస్ రాజీవ్‌శర్మ అధికారులను ఉత్తేజపరిచారు. ప్రాజెక్ట్‌లో ఆస్తుల సేకరణ వేగవంతంగా కొనసాగుతోందంటూ అభినందనలతో ముంచెత్తారు. సచివాలయంలో మంగళవారం మెట్రోరైల్ ప్రాజెక్ట్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ్ ) సమావేశాన్ని ఆయన చాంబర్‌లో నిర్వహించారు. ఇందులో ప్రధాన ఎజెండాగా ఉన్న ఆస్తుల సేకరణపై సమీక్ష నిర్వహించారు. హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రాజెక్ట్ పురోగతి.., గత ఎస్టీఎఫ్ సమావేశం నుంచి తాజా సమావేశం వరకు గల పురోగతిపై నివేదిక సమర్పించారు. మొత్తం 204 ఆస్తుల సేకరణపై సమీక్షించగా ఇందులో 157 ప్రైవేట్ ఆస్తులు, 47 ప్రభుత్వ ఆస్తులున్నాయి. గత ఎస్టీఎఫ్ సమావేశం నుంచి ఇప్పటి వరకు 39 ఆస్తుల సేకరణ పూర్తిచేసి కూల్చివేసినట్లు హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తుల సేకరణలో పురోగతి సాధించినట్లు చెప్పారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, యూసుఫ్‌గూడ, ముషీరాబాద్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో జటిలంగా ఉన్న సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. మరో 13 ప్రభుత్వ ఆస్తుల సేకరణను పూర్తిచేసి.. కూల్చివేసినట్లు జీహెచ్ఎంసీ స్పెషల్ కమిషనర్ సోమేష్‌కుమార్ వెల్లడించారు. మే నెలాఖరు వరకు ప్రభుత్వ ఆస్తుల సేకరణ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామన్నారు. మిగిలిన 137 ఆస్తుల సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని..జంట జిల్లాల కలెక్టర్లు సీఎస్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే 100 ఆస్తుల సేకరణ పూర్తికాగా.. 45 ఆస్తులు నష్టపరిహారం పంపిణీ దశలో ఉన్నాయని వివరించారు. పలు మార్గాల్లో పిల్లర్ల నిర్మాణానికి వీలుగా ట్రాఫిక్ అనుమతులు



ఎస్టీఎఫ్ సమావేశంలో పాల్గొన్న సీఎస్ రాజీవ్‌శర్మ, అధికారులు

జారీచేయాలని సీఎస్ ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. పిల్లర్ల నిర్మాణం పూర్తయిన వెంటనే బారికేడ్లను తొలగించాలని సూచించారు. రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీఆర్ మీనా, హోంశాఖ కార్యదర్శి బి. వెంకటేశం, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్. శివశంకర్, నగర పోలీస్ కమిషనర్ ఎం. మహేందర్‌రెడ్డి, జలమండలి ఎండీ ఎం. జగదీశ్వర్, కలెక్టర్ నిర్మల, రంగారెడ్డి కలెక్టర్ రఘునందర్‌రావు, ఫైర్ సర్వీసెస్ డీజీ రాజీవ్‌రతన్, ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, ఆర్టీసీ జేఎండీ రమణారావు, ట్రాఫిక్ డీసీపీ( సైబరాబాద్) అవినాశ్‌మహంతి, డీసీపీ ట్రాఫిక్ -2 (హైదరాబాద్) ఏవీ రఘునాథ్, డీసీపీ ట్రాఫిక్ -1 (హైదరాబాద్) ఎల్ఎస్ చౌహన్, హెచ్ఎంఆర్ సీఈ జియావుద్దీన్, ఇంజినీర్లు మల్లికార్జున్, రాజేశ్వర్, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎల్అండ్‌టీ మెట్రో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంపీ నాయుడు పాల్గొన్నారు.

**చెక్‌పోస్ట్ వద్ద మూలమలుపుకు గ్రీన్‌సిగ్నల్**

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద మెట్రోరైల్ కారిడార్ నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులు తొలిగిపోయాయి.నాలుగేళ్లుగా నానుతున్న ఈ అంశానికి తాజాగా తెరపడింది. జూబ్లీహిల్స్ రోడ్ నెం.5 నుంచి పెద్దమ్మటెంపుల్ మార్గంలో చెక్‌పోస్టు వద్ద మెట్రో కారిడార్ మూలమలుపు తిరగాల్సి ఉంది.



జూబ్లీచెక్ పోస్టు మూలమలుపు వద్ద కూల్చివేత పనులు

ఇది చాలా ప్రమాదకరంగా ఉండడంతో భద్రతాపరంగా ఎంత మాత్రం శ్రేయస్కరంకాదని హెచ్ఎంఆర్ వర్గాలు తేల్చాయి. దీంతోగతంలో సేకరించిన ఆస్తులతో పాటు గౌతంరెడ్డికి చెందిన ఆస్తిని సైతం సేకరించాలని నిర్ణయించారు. 598 చదరపు గజాల ఆస్తికి రూ. 5.30 కోట్లను చెల్లించి స్వాధీనం చేసుకున్నారు. దీంతో మూలమలుపునకు గ్రీన్‌సిగ్నల్ లభించినట్లయింది.

**కూల్చివేతల్లో జోష్**

మెట్రోరైల్ ప్రాజెక్ట్ ఆస్తుల సేకరణ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. సికింద్రాబాద్‌లోని 8 రైల్వే ఆస్తులు సహా యూసుఫ్‌గూడలో 6 ఆస్తులు..మాదాపూర్, నాంపల్లి ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న ఆస్తుల సేకరణను విజయవంతంగా పూర్తిచేస్తున్నారు. హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేష్‌కుమార్, జంట జిల్లాల కలెక్టర్లు నిర్మల, రఘునందన్‌రావు ప్రత్యేక చొరవ చూపి ఆస్తుల సేకరణ ప్రక్రియను విజయవంతంగా కొనసాగిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని 2 ఎకరాల విస్తీర్ణంగల 8 రైల్వే ఆస్తులకు గాను రూ. 45 కోట్లును దక్షిణ మధ్యరైల్వేకు చెల్లించి సేకరించారు. యూసుఫ్‌గూడ ప్రాంతంలోని 1550 చదరపు గజాల విస్తీర్ణంలోని 6 ఆస్తులకుగాను రూ. 23.67లను చెల్లించి స్వాధీనం చేసుకున్నారు. యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం ఎదుట గల 5 ఆస్తులు, 400 చదరపు గజాల స్థలానికి గాను 2 కోట్లు, మాదాపూర్‌లోని అశోక్‌యాదవ్ భవన విస్తీర్ణం 169 చదరపు గజాలు, నాంపల్లి వద్ద గల బాంబే బార్ అండ్ రెస్టారెంట్‌కు చెందిన 88 చదరపు గజాలు, క్లాక్‌టవర్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్ వరకు గల 400 చదరపు గజాలకు రూ. 5 కోట్లను నష్టపరిహారంగా చెల్లించారు. బేగంపేట జబ్బార్ బిల్డింగ్, చింతవార్ బిల్డింగ్, ఎస్బీహెచ్ బిల్డింగ్‌ల కూల్చివేతలు చివరిదశకు చేరినట్లు హెచ్ఎంఆర్ వర్గాలు తెలిపాయి.

Sakshi DT- 29/4/15

# సురక్షితంగా కూల్చివేతలు: సీఎస్



మెట్రో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో పనుల పురోగతిని సమీక్షిస్తున్న రాజీవ్‌శర్మ



మెట్రో పనుల కోసం కూల్చివేస్తున్న భవంతులు

సాక్షి,సిటీబ్యూరో:

నగరంలో మెట్రో రైలుప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన ఆస్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ జీహెచ్ఎంసీ,హెచ్ఎంఆర్,ఎల్అండ్‌టీ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై బహుళ అంతస్తుల భవనాలను కూల్చివేస్తున్న క్రమంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రక్షణ ఏర్పాట్లు చేసిన తరవాతనే కూల్చివేతలు జరపాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో జరిగిన ఉన్నతస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో మెట్రో పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. మెట్రో పనుల కోసం మొత్తం 204 ఆస్తులను కూల్చివేయాల్సి ఉందని..ఇందులో 157 ప్రైవేటు,మరో 47 ప్రభుత్వ ఆస్తులున్నాయని హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి సీఎస్‌కు తెలిపారు. పక్షం రోజులుగా 39 భవంతులను అడ్డుతొలగించామన్నారు. తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, యూసుఫ్‌గూడా, ముషీరాబాద్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఆస్తులను తొలగించే ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు. మే నెల చివరినాటికి మొత్తం ప్రభుత్వ ఆస్తులను తొలగిస్తామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 100 ఆస్తుల సేకరణకు సంబంధించిన ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చిందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మరో 45 ఆస్తులకు సంబంధించి పరిహారం అందజేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేష్‌కుమార్,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**తాజాగా మెట్రో పనుల కోసం కూల్చివేసిన భవనాలు..**

- సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 8 రైల్వే భవంతుల కూల్చివేత. వీటికి సంబంధించి రూ.45 కోట్ల పరిహారం ద.మ.రైల్వేకు అందజేసిన హెచ్ఎంఆర్.
- యూసుఫ్‌గూడాలో 1550 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఆరు భవనాలు తొలగింపు. రూ.23.67 కోట్ల పరిహారం బాధితలకు అందజేసిన హెచ్ఎంఆర్.
- జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ ప్రాంతంలో 598 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న నందినికేఫ్/గౌతంరెడ్డి ఆస్తుల తొలగింపు. బాధితులకు రూ.5.30 కోట్ల పరిహారం అందజేత.
- యూసుఫ్‌గూడా విజయ్‌భాస్కర్‌రెడ్డి స్టేడియం సమీపంలో 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న 5 ఆస్తుల తొలగింపు. రూ.2 కోట్ల పరిహారం అందజేత.
- మాదాపూర్‌లో 169 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న అశోక్‌యాదవ్ భవనం తొలగింపు.
- నాంపల్లిలో 88 చదరపు అడుగుల విస్తీర్నంలో ఉన్న భవనం కూల్చివేత.
- సికింద్రాబాద్ క్లాక్‌టవర్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్ వకు 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాల తొలగింపు, రూ.5 కోట్ల పరిహారం అందజేత.

The Munsif DT 29/04/15

# انہدامی کاروائی کے دوران چوکسی اختیار کرنے کا مشورہ

## اسپیشل ٹاسک فورس کا اجلاس چیف سکریٹری راجیوشرما خطاب



چیف سکریٹری راجیوشرما اسپیشل ٹاسک فورس کے اجلاس سے مخاطب کرتے ہوئے۔

حیدرآباد۔28/اپریل (منصف نیوز بیورو) چیف سکریٹری تلنگانہ اسٹیٹ ڈاکٹر راجیوشرما نے آج اسپیشل ٹاسک فورس کے اجلاس میں حیدرآباد میٹرو ریل پراجکٹس کے تعمیراتی کاموں کی پیش رفت کا جائزہ لیا۔ منیجنگ ڈائرکٹر این وی ایس ریڈی نے گذشتہ اجلاس میں کیے گئے فیصلوں پر عمل آوری سے متعلق تفصیلی رپورٹ پیش کی۔ اور بتایا کہ گذشتہ دو ہفتوں کے دوران تقریباً 204 جائیدادوں کے حصول کے بعد انہیں منہدم کیا گیا جن میں 157 خانگی اور 47 سرکاری جائیدادیں شامل ہیں۔ سکندرآباد ریلوے اسٹیشن، مشیرآباد، یوسف گوڑہ، جوبلی ہلز کی بعض اہم جائیدادیں بھی شامل ہیں۔ کمشنر بلدیہ سومیش کمار نے بتایا کہ مزید 13 سرکاری جائیدادوں کو جاریہ ہفتہ منہدم کیا گیا۔ کلکٹر حیدرآباد اور کلکٹر رنگاریڈی ڈسٹرکٹ نے بتایا کہ 137 خانگی جائیدادیں کے منجملہ 100 جائیدادوں کے حصول کے لئے مالکین سے بات چیت جاری ہے۔ جن میں 45 جائیدادوں کے معاوضہ کے چیکس جاری کئے جاچکے ہیں۔ مذکورہ کاموں کی پیش رفت پر اطمینان کا اظہار کرتے ہوئے چیف سکریٹری نے کمشنر بلدیہ سومیش کمار منیجنگ ڈائرکٹر حیدرآباد میٹرو ریل اور کلکٹر حیدرآباد کو مشورہ دیا کہ ماباقی جائیدادوں کے حصول کیلئے اس طرح اپنی کوشش جاری رکھیں اور جائیدادوں کے انہدام کے موقع پر تمام احتیاطی اقدامات پر خصوصی توجہ مرکوز کریں۔ اور راستہ گذرنے والوں کو کوئی مشکلات نہ آئے انہوں نے ایل اینڈ ٹی کے ڈائرکٹر کو ہدایت دی کہ وہ پلرس کے بنیاد کے کاموں کی تکمیل کے بعد فوری طور پر بریکیڈس ہٹادیں۔ اور اس سڑک کی فوری تعمیر عمل میں لائیں تا کہ ٹریفک گذرنے میں آسانی پیدا ہوسکے۔ اجلاس میں پرنسپل سکریٹری محکمہ مال بی آر مینا، سکریٹری داخلہ بی وینکٹیشم، سکریٹری فینانس این شیوشنکر، کمشنر پولیس حیدرآباد ایم مہندر ریڈی، منیجنگ ڈائرکٹر حیدرآباد واٹر ورکس ایم جگدیشور، کلکٹر حیدرآباد، نرملا، کلکٹر رنگاریڈی، رگھونندن راؤ کے علاوہ دیگر اعلی عہدیداروں نے شرکت کی۔